News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్

NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :298 | ఖమ్మం | ఆదివారం, నవంబర్ 29, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# డీలిమిటేషన్ సెగ..
# ఢిల్లీకి సీఎం!

- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలపై కీలక చర్చలు..
- కర్ణాటక, కేరళ సీఎంలతో భేటీ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానంతోనూ మంతనాలు
- నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు పార్లమెంట్ సమావేశాలు



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలు దేరారు. శనివారం రాత్రి దేశ రాజధానికి వెళ్లిన ఆయన పర్యటన కు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో రాజకీయ ప్రాధా న్యత ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల ప్రతిపాదనలపై కాంగ్రెస్ పార్టీ అనుసరిం చాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఆయన ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. నవంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం - మిగతా3లో



## డీలిమిటేషన్ బిల్లుకు బీజేపీ హర్షం

- అన్ని పార్టీలు మద్దతు తెలపాలి..
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపు
- దేశ చరిత్రలో కీలక మైలురాయి
- డీలిమిటేషన్‌కు విపక్షాల మద్దతు



## ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నం

- 'ఇది ప్రజాస్వామ్యాన్ని అంతమొందించే కుట్ర'..
- డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాలని ఇండియా కూటమి నిర్ణయం
- ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- కేంద్రంపై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు




## తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు

- కీలక శాఖల్లో మార్పులు.. పలువురికి అదనపు బాధ్యతలు
- హెచ్ఎండీఏ, మెట్రో రైల్, మూసీ ప్రాజెక్టుల బాధ్యతల్లో మార్పులు

## నడిచైనా బంగ్లాకు వస్తా.. ఉరిశిక్ష ఉన్నా వెనక్కి తగ్గని షేక్ హసీనా



- బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తున్నట్లు ప్రకటించిన మాజీ ప్రధాని షేక్ హసీనా
- డిసెంబర్ 16న దేశంలో అడుగుపెడతానని వెల్లడి
- మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఉరిశిక్ష
- వస్తే అరెస్ట్ చేసి శిక్ష అమలు చేస్తామన్న బంగ్లాదేశ్ ప్రభుత్వం

## నారీశక్తికి ఇచ్చిన హామీని నెరవేరుస్తాం

- మహిళా రిజర్వేషన్ల అమలును ఏ పార్టీ కూడా అడ్డుకోలేదు.. అమలు చేసి తీరుతాం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం
- మహిళలకు చట్టసభల్లో 33 శాతం వాటా కల్పిస్తాం
- డీలిమిటేషన్ రెండో బిల్లుపై లోక్‌సభకు రాష్ట్రపతి సిఫార్సు
- పార్లమెంట్ సమావేశాలకు సహకరించాలి: కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- మహిళా సాధికారతకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది



## తిరుప్పరంకుండ్రం కొండపై వెలిగిన కార్తీక దీపం

- సుప్రీంకోర్టు ఆదేశాలతో తిరుప్పరంకుండ్రంలో కార్తీక దీపోత్సవం
- కొండపై ఉన్న ప్రాచీన రాతి స్తంభంపై దీపం వెలిగించిన అర్చకులు
- దర్గా చుట్టూ 50 మీటర్ల బఫర్ జోన్ మరియు సీఆర్‌పీఎఫ్ భద్రత
- కొండపైకి 50 మంది భక్తులకు మాత్రమే అనుమతి
- కోర్టు ధిక్కార పిటిషన్‌తో చర్యలు చేపట్టిన తమిళనాడు యంత్రాంగం





## పూలే దంపతుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

- డీలిమిటేషన్‌తో తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 175కు!
- లోక్‌సభ స్థానాలు 25కు పెరిగే అవకాశం.. మహిళా రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు
- ప్రతిపక్షాల వైఖరిపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శలు

హైదరాబాద్

నియోజకవర్గాల పునర్విభజనతో తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 175కు, లోక్‌సభ స్థానాలు 25కు పెరిగే అవకాశం ఉందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు వెల్లడించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు చట్టసభల్లో స్థానాల సంఖ్యను పెంచితే అన్ని ప్రాంతాలు, సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును తాము స్వాగతిస్తున్నామని - మిగతా3లో

## తెలంగాణలో ముగింపు దశకు ఎస్ఐఆర్ ప్రక్రియ



- డిసెంబరు 22న తుది ఓటర్ల జాబితా ప్రకటన
- డిసెంబరు 15 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ..
- అర్హులకు మరో అవకాశం
- 3.38 కోట్ల నుంచి 2.64 కోట్లకు తగ్గిన ముసాయిదా జాబితా

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, అభ్యంతరాల పరిశీలనకు సంబంధించి ఎన్నికల సంఘం గడువును మరోసారి పొడిగించింది. తాజా షెడ్యూల్ ప్రకారం డిసెంబరు 15 వరకు నోటీసుల జారీ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కొనసాగనుంది. తుది ఓటర్ల జాబితాను డిసెంబరు 22న ప్రకటించనున్నారు. ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందు తెలంగాణలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించిన ఎన్యుమరేషన్ ప్రక్రియలో 2,64,87,213 మంది ఓటర్లు మాత్రమే తమ వివరాలతో కూడిన ఫారాలను సమర్పించారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను గైర్హాజరు, - మిగతా3లో

## చంద్రబాబు, జగన్ తక్షణమే గళమెత్తాలి




- ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ పిలుపు
- లోక్‌సభ స్థానాలను 850కి పెంచే యోచనపై రాహుల్ గాంధీ అభ్యంతరం
- మహిళా రిజర్వేషన్ల అమలుకు ప్రస్తుతమున్న 543 స్థానాలే సరిపోతాయన్న ప్రకటన
- తాజా కులగణన ఆధారంగానే నియోజకవర్గాల ప్రక్రియ చేపట్టాలన్న డిమాండ్
- రాజ్యాంగ విలువల రక్షణకు ముందుకు రావాలని చంద్రబాబు, జగన్‌లకు విజ్ఞప్తి
- దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తు కోసం యువత గళం విప్పాలని రాహుల్ పిలుపు

# తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ, మరికొందరికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఐఏఎస్, నాన్ క్యాడర్ అధికారుల బదిలీలతో పాటు కీలక పట్టణాభివృద్ధి సంస్థలు, మెట్రో రైల్, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుల బాధ్యతల్లో మార్పులు చేసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శిగా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ కమిషనర్ బాధ్యతలను కూడా ఆయనకు అప్పగించింది.

### హెచ్‌ఎండీఏ కమిషనర్‌గా ఈవీ నరసింహారెడ్డి

హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఈవీ నరసింహారెడ్డిని నియమించింది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది.

### మెట్రో రైల్ బాధ్యతల్లో మార్పులు

హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బి. అజిత్ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) అప్పగించింది. మెట్రో రైల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఈఎస్ఎస్‌డీ మనోజ్‌ను నియమించింది.

### జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏలో అదనపు బాధ్యతలు

జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్‌గా మయాంక్ మిట్టల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హెచ్‌ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా కె. చంద్రకళను నియమించింది.

### విద్యాశాఖలో పి. రాముకు బాధ్యతలు

విద్యాశాఖకు సంబంధించిన ప్రాజెక్టుల ప్రత్యేక అధికారిగా పి. రామును ప్రభుత్వం నియమించింది. ఈ బదిలీలు, నియామకాలతో పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, విద్యాశాఖకు సంబంధించిన కీలక విభాగాల్లో పరిపాలనా బాధ్యతల పునర్వ్యవస్థీకరణ జరిగింది.

### అధికారుల బదిలీల వివరాలు

సర్ఫరాజ్ అహ్మద్: హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ కార్యదర్శి; హైదరాబాద్ మెట్రోపాలిటన్ కమిషనర్.

ఈవీ నరసింహారెడ్డి: హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్; మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా అదనపు బాధ్యతలు.

బి. అజిత్ రెడ్డి: హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు.

మయాంక్ మిట్టల్: జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు.

కె. చంద్రకళ: హెచ్‌ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్.

ఐఈఎస్ఎస్‌డీ మనోజ్: హైదరాబాద్ మెట్రో రైల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్.

పి. రాము: విద్యాశాఖ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి.

# పూలే దంపతుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రాంచందర్ రావు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు ప్రజలతోపాటు రాజకీయ పార్టీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు విద్యావకాశాలు కల్పించడంతోపాటు రాజకీయ రంగంలోనూ సముచిత ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచిస్తున్నారని తెలిపారు.

### తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 175కు పెరిగే అవకాశం

డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 175కు, లోక్‌సభ స్థానాలు 25కు పెరుగుతాయని అంచనా వేస్తున్నట్లు రాంచందర్ రావు చెప్పారు. దేశ జనాభా గణనీయంగా పెరిగిన నేపథ్యంలో చట్టసభల్లో ప్రజాప్రాతినిధ్యం కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 2011 జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అభిప్రాయపడ్డారు.

### దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకూడదు

జనాభా ప్రాతిపదికన మాత్రమే స్థానాలను పెంచితే దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని రాంచందర్ రావు పేర్కొన్నారు. అయితే మహిళా రిజర్వేషన్లతోపాటు లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలకు 50 శాతం పెంపు చేపడితే ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని అభిప్రాయపడ్డారు. ఈ విధానం ద్వారా ప్రాంతీయ సమతుల్యతను కాపాడవచ్చని తెలిపారు.

### ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాతినిధ్యం పెరుగుతుంది

నియోజకవర్గాల సంఖ్య పెరిగితే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వ్‌డ్ స్థానాలు పెరిగే అవకాశం ఉంటుందని రాంచందర్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. వెనుకబడిన తరగతుల వారికి



కూడా చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరుగుతుందని చెప్పారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రాజకీయ అవకాశాలు విస్తరించేందుకు సీట్ల పెంపు దోహదపడుతుందని పేర్కొన్నారు.

### మహిళా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారంటూ విమర్శలు

మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని చెబుతూనే ప్రతిపక్షాలు వాటి అమలుకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. గతంలోనూ మహిళా రిజర్వేషన్ల అంశానికి కాంగ్రెస్ పార్టీ అంగీకరించలేదని విమర్శించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతోపాటు చట్టసభల్లో స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదనలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

### కాంగ్రెస్, ఇండియా కూటమిపై ధ్వజం

డీలిమిటేషన్ బిల్లును ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు వ్యతిరేకించడంపై రాంచందర్ రావు మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మరింత ప్రాతినిధ్యం లభించే అవకాశాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై ప్రశ్నలు సంధించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కొంతమందికి ప్రయోజనం కలిగేలా నియోజకవర్గాల విభజన చేపట్టిందని ఆరోపించారు.

### ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లులకు మద్దతు

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్లతోపాటు డీలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెడితే స్వాగతిస్తామని రాంచందర్ రావు తెలిపారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా చట్టసభల్లో స్థానాల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. ఈ బిల్లులు ఆమోదం పొందితే అసమానతలు తగ్గి అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులకు క్యూఆర్ కోడ్‌తో వాటర్‌ప్రూఫ్ పాస్ పుస్తకాలు

**వరంగల్ :** తెలంగాణలో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 18 నెలల్లో సమగ్ర భూసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడతలో 373 గ్రామాల్లో చేపట్టిన రీసర్వేను డిసెంబరు చివరికి ముగించనున్నారు. అనంతరం రైతులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన వాటర్‌ప్రూఫ్ పాస్ పుస్తకాలు అందజేస్తారు. వ్యవసాయ భూములతోపాటు గ్రామీణ నివాస స్థలాలు, ఇళ్లు, ఆబాదీ ఆస్తులకూ మ్యాప్‌తో కూడిన గుర్తింపు పత్రాలు జారీ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.తెలంగాణలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూసర్వే నిర్వహించనుంది. ఏడాదిన్నరలో రాష్ట్రవ్యాప్తంగా సర్వే ప్రక్రియను పూర్తిచేసి రైతులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన వాటర్‌ప్రూఫ్ పాస్ పుస్తకాలను అందజేయాలని డిసైడ్ అయింది. వ్యవసాయ భూములతో పాటు గ్రామాల్లోని నివాస స్థలాలు, ఇళ్లు, ఆబాదీ ఆస్తులకు కూడా ప్రత్యేకంగా సర్వే నిర్వహించి గుర్తింపు పత్రాలు జారీ చేయనుంది. భూముల యాజమాన్యం, విస్తీర్ణం, హద్దులకు సంబంధించిన వివరాలను మ్యాపింగ్‌తో అనుసంధానించడం ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సర్వే పూర్తయిన తర్వాత వ్యవసాయ భూములకు, ఆబాదీ ఆస్తులకు వేర్వేరుగా పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపారు.భూసర్వేలో భాగంగా మొదటి విడతలో జిల్లాకు 70 గ్రామాల చొప్పున మొత్తం 373 గ్రామాల్లో రీసర్వే చేపట్టినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఈ ప్రక్రియను డిసెంబరు చివరి నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వేను సమర్థంగా నిర్వహించేందుకు ఇప్పటికే తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి స్థానిక ప్రజాప్రతినిధులతో విస్తృతంగా సమావేశాలు నిర్వహించినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, రైతుల అభ్యంతరాలను ముందుగానే గుర్తించి పరిష్కరించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.సర్వే సమయంలో భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు కనిపించిన ప్రాంతాల్లో రైతుల మధ్య వివాదాలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి సూచించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు ప్రత్యక్షంగా పాల్గొని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు చెప్పారు. ముఖ్యంగా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్ల విషయంలో తేడాలు ఉంటే సంబంధిత రికార్డులను పరిశీలించి న్యాయబద్ధంగా పరిష్కరించాలన్నారు. ప్రైవేటు వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న ఆధారాలు, చట్టబద్ధమైన రికార్డుల ప్రకారం వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన సమస్యలను మాత్రం అధికారిక రికార్డుల ఆధారంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.కొత్తగా జారీ చేయనున్న పాస్ పుస్తకాలపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. స్మార్ట్‌ఫోన్‌తో దాన్ని స్కాన్ చేయగానే సంబంధిత భూమి సర్వే నంబరు, విస్తీర్ణం, ల్యాండ్ పార్సిల్ మ్యాప్ తదితర వివరాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రతి భూమి యజమానికి సంబంధించిన ఆస్తుల వివరాలను మ్యాపింగ్‌తో అనుసంధానించనున్నట్లు వెల్లడించారు. ఒక వ్యక్తికి వివిధ సర్వే నంబర్లలో భూములు ఉన్నప్పటికీ వాటన్నింటి వివరాలను ఒకే పాస్ పుస్తకంలో ప్రత్యేక పేజీల ద్వారా పొందుపరుస్తారు. దీనివల్ల భూమికి సంబంధించిన సమాచారం కోసం పదేపదే రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గే అవకాశం ఉంటుందని చెప్పారు. వాటర్‌ప్రూఫ్ పాస్ పుస్తకాలతో పత్రాలు తడవడం, చిరిగిపోవడం వంటి సమస్యలకూ పరిష్కారం లభించనుందన్నారు.ఈసారి భూసర్వేను వ్యవసాయ భూములకే పరిమితం చేయకుండా గ్రామాల్లోని నివాస స్థలాలు, ఇళ్లు, ఆబాదీ ఆస్తులకూ విస్తరించనున్నారు. 100, 150 లేదా 500 గజాలు.. ఎంత విస్తీర్ణంలో స్థలం ఉన్నా దానికి సంబంధించిన మ్యాప్‌తో కూడిన ఆస్తి గుర్తింపు పత్రాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.

## డీలిమిటేషన్ సెగ.. ఢిల్లీకి సీఎం!

-మొదటిపేజీ తరువాయి

సంతరించుకుంది.

### దక్షిణాది సీఎంలతో కీలక సమావేశం

డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు నవంబర్ 29న ఢిల్లీలో దక్షిణాది కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళ ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ ఈ చర్చల్లో పాల్గొననున్నట్లు సమాచారం. హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు కూడా ఈ అంశంపై జరిగే ఉమ్మడి చర్చలు, మీడియా సమావేశంలో పాల్గొనే అవకాశం ఉందని వార్తలు వెలువడ్డాయి.

### దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై ఆందోళన

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో స్థానాల సంఖ్యను 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రతిపాదన దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఈ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం కానుంది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం జరిగే ప్రమాదం ఉందన్న ఆందోళనను నేతలు వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇప్పటికే ఈ అంశంపై స్పందించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను సమష్టిగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రతిపాదనలోని లాభనష్టాలను పరిశీలించిన తర్వాతే తమ పార్టీ వైఖరిని వెల్లడిస్తామని తెలిపారు.

### మహిళా రిజర్వేషన్లకు మద్దతు.. సీట్ల పెంపుపై అభ్యంతరాలు

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న అంశానికి కాంగ్రెస్ సహా పలు రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయి. అయితే మహిళా రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపుతో అనుసంధానించే కేంద్ర ప్రతిపాదనపై విభేదాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా రిజర్వేషన్ల పేరుతో దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తగ్గకూడదన్నది కాంగ్రెస్ నేతల ప్రధాన వాదనగా ఉంది.

### కాంగ్రెస్ అధిష్ఠానంతోనూ చర్చలు

ఢిల్లీ పర్యటనలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు, పార్టీ అధిష్ఠానంతో సమావేశమయ్యే అవకాశం ఉంది. డీలిమిటేషన్ బిల్లుపై పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహం, దక్షిణాది రాష్ట్రాల తరఫున లేవనెత్తాల్సిన అంశాలు, ప్రతిపక్ష పార్టీల సమన్వయం వంటి విషయాలపై చర్చలు జరగనున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

### నవంబర్ 30 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన రాజ్యాంగ సవరణ ప్రతిపాదనలను పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ముందుకు తీసుకురావాలని భావిస్తోంది. నవంబర్ 30న లోక్‌సభ సమావేశాలు ప్రారంభం కానుండగా, డిసెంబర్ 2న రాజ్యసభ సమావేశం జరగనుంది. డిసెంబర్ 3తో ప్రత్యేక సమావేశాలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో జరిగే చర్చలు, సమావేశాల అనంతరం కాంగ్రెస్ పార్టీ వెల్లడించే వైఖరిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## తెలంగాణలో ముగింపు దశకు ఎస్ఐఆర్ ప్రక్రియ



-మొదటిపేజీ తరువాయి

శాశ్వతంగా వలస వెళ్లినవారు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు కలిగినవారు తదితర కేటగిరీల కింద గుర్తించారు. దీంతో ఆగస్టు 17న విడుదల చేసిన ముసాయిదా జాబితాలో ఓటర్ల సంఖ్య 2.64 కోట్లకు చేరింది.

### 92.88 లక్షల మందికి నోటీసులు

ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించిన వారిలోనూ కొందరి వివరాల్లో వ్యత్యాసాలు, మరికొందరికి 2002 నాటి ఓటర్ల జాబితాతో అనుసంధానం లేకపోవడం వంటి అంశాలను ఎన్నికల అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మొత్తం 92,88,188 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. వీరిలో పేర్లు, వయస్సు, ఇతర వివరాల్లో తేడాలున్నవారితో పాటు పాత ఓటర్ల జాబితాతో సంబంధాన్ని నిరూపించుకోవాల్సిన వారు ఉన్నారు. నోటీసులు అందుకున్నవారి నుంచి వివరణలు, అవసరమైన పత్రాలు స్వీకరించి విచారణ చేపట్టారు.

### 2.63 కోట్ల మందికి తుది జాబితాలో చోటు

నవంబరు 17న వెల్లడైన వివరాల ప్రకారం, 2,63,53,511 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చేందుకు గుర్తించారు. వీరిలో నోటీసులు అందుకున్న ఓటర్లు కూడా ఉన్నారు. మరోవైపు 57,644 మంది ఓటర్లను అర్హత లేనివారిగా గుర్తించగా, 76,058 మంది ఓటర్లకు సంబంధించిన నిర్ణయం పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ గణాంకాలు పరిశీలన ప్రక్రియలోని ఒక దశకు సంబంధించినవి మాత్రమే. తుది జాబితాలో ఎంతమంది ఓటర్లకు చోటు లభిస్తుందన్నది డిసెంబరు 22న స్పష్టమవుతుంది.

### గడువు పొడిగించిన ఎన్నికల సంఘం

మొదట నవంబరు 30న తుది ఓటర్ల జాబితా విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే నోటీసుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారానికి మరింత సమయం అవసరమవడంతో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను సవరించింది. తాజా నిర్ణయం ప్రకారం డిసెంబరు 15 వరకు నోటీసుల ప్రక్రియతో పాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం కొనసాగుతుంది. తుది జాబితా డిసెంబరు 22న ప్రచురితం కానుంది.

### గైర్హాజరు, వలస, మరణించిన ఓటర్లకు మరో అవకాశం

ఎన్యుమరేషన్ సమయంలో ఫారాలు సమర్పించలేకపోయిన గైర్హాజరు, వలస వెళ్లిన, మరణించినట్లు లేదా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు ఉన్నట్లు గుర్తించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక గడువు ఇచ్చింది. నవంబరు 18లోగా సంబంధిత ఫారాల తయారీ, ముద్రణ పూర్తి చేయాలని, నవంబరు 18 నుంచి 30 వరకు వాటి పంపిణీ, సేకరణ చేపట్టాలని ఆదేశించింది. సేకరించిన ఫారాల పరిశీలన, పరిష్కార ప్రక్రియను డిసెంబరు 10లోగా పూర్తి చేయాలని సూచించింది.

### పేరు లేకపోతే ఫారం-6 ద్వారా దరఖాస్తు

ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, ఓటు హక్కుకు అర్హత ఉన్నవారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఇందుకోసం ఫారం-6 సమర్పించవచ్చు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత కూడా ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైనవారు అవసరమైన వివరాలు, పత్రాలతో దరఖాస్తు చేసి తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.

### తుది జాబితాపై ఉత్కంఠ

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా భారీ సంఖ్యలో ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగింపునకు గురికావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే ముసాయిదా జాబితాలో పేరు లేకపోవడం ఒక్కటే ఓటు హక్కు శాశ్వతంగా కోల్పోయినట్లు కాదని, అర్హత ఉన్నవారు నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అభ్యంతరాలు, నోటీసులు, కొత్త దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యాక డిసెంబరు 22న విడుదలయ్యే తుది జాబితాతో తెలంగాణలో ఓటర్ల వాస్తవ సంఖ్యపై స్పష్టత రానుంది.

## పెగడపల్లి లో నూతన సీ సీ రోడ్లు ప్రారంభోత్సవం చేసిన స్థానిక సర్పంచ్ ఈక సుమలత



సికె న్యూస్ నవంబర్ 28 మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పెగడపల్లి లోతెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క గారి ప్రత్యేక చొరవతో ఎస్డిఎఫ్ ఐటిడిఏ ద్వారా నూతన సీ సీ రోడ్లు గ్రామాల అభివృద్ధి లో భాగంగా ప్రత్యేక నిధులు కల్పించారు నేడు నూతన సీ సీ రోడ్లు ప్రారంభోత్సవం చేసిన స్థానిక సర్పంచ్ఈక సుమలత శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు నోముల ఏకాంబరం నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్లు రమేష్, ఓబీసీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ప్రశాంత్ యాదవ్ఉప సర్పంచ్ జక్కుల సురేందర్ , మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు సాయి మల్లు, కత్తుల గట్టయ్య, రమేష్ సురేష్ జంపయ్య , రంజిత్ సమ్మయ్య కాంతారావు రజనీకాంత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కల్పించిన మంత్రి సీతక్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు

## ఓటాయి లో ఉచిత కంటి వైద్య శిబిరం

**స్వర్గీయ డాక్టర్ వెంకటరత్నం గారి జ్ఞాపకార్థం**






సికె న్యూస్ నవంబర్ 28 మహబూబాబాద్ జిల్లా (పతినిధి: దుర్గం మురళి
మహబూబాబాద్ కొత్తగూడ మండలంలోని ఓటాయి లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యులు స్వర్గీయ డాక్టర్ వెంకటరత్నం గారి జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పాలడుగు రేణుకా దేవి, సూర్య స్వచ్ఛంద సేవా ట్రస్ట్ మహబూబాబాద్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా కంటి పేషెంట్స్ కు పరీక్షలు నిర్వహించి కళ్ళజోడు మరియు ఉచిత కంటి ఆపరేషన్ వారందరికీ అవకాశాన్ని కల్పించారు(ఈ కార్యక్రమంలో ఓటాయి గ్రామ స్థానిక సర్పంచ్ పెండ్యాల సారంగపాణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ రేనియా తండా సర్పంచ్ మాలోత్ లక్ష్మీ రావుజి, అతిథులు మద్దికాయల సుధాకర్ ఓంకార్, మాజీ ఎంపీపీ కొత్తగూడ మాలోత్ చిలుకమ్మ వార్డు సభ్యులు ఎరుకల రాజ్ కుమార్, ధనుసరి జ్యోతి స్వామి, తగిడి సరిత వసంతారావు, చింత సరిత సంజీవ గ్రామ పెద్దలు జెండా రామారావు నాయకులు (పజలు తదితరులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలకు కలర్ జిరాక్స్ ప్రింటర్ బహూకరణ

- రూ.20 వేల విలువైన ప్రింటర్ అందజేసిన పూర్వ విద్యార్థి




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు నవంబర్ 28 2026:** స్థానిక గురుకుల పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి తన వంతు సహకారం అందించారు. 1991--92 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి స్టేట్ ఫస్ట్ ర్యాంకర్, పూర్వ విద్యార్థి పింజర్ల నాగేశ్వరరావు రూ. 20 వేల విలువైన కలర్ జిరాక్స్ ప్రింటర్‌ను శనివారం పాఠశాలకు బహూకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మి చేతుల మీదుగా ప్రింటర్‌ను అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి, పాఠశాల పరిపాలనా అవసరాలకు ఈ ప్రింటర్ ఎంతగానో ఉపయోగపడనుంది.అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల పరిసరాలను పరిశీలించి, తాము చదువుకున్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులు ఒకచోట చేరడంతో ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆనందంగా గడిపారు. తాము విద్యనభ్యసించిన పాఠశాలకు తిరిగి వచ్చి తమ వంతు సహకారం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, వేమురాజు, పూర్వ విద్యార్థులు అనిల్ కుమార్, షేక్ మస్తాన్, సిలువేరు శ్రీనివాసరావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

- పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్
- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సికే న్యూస్ ప్రతినిధి నవంబర్ 28: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చౌరస్తాలో దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే చేసిన సామాజిక సేవలను, విద్యాభివృద్ధికి ఆయన అందించిన కృషిని స్మరించుకున్నారు. మహిళా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే గొప్ప సంఘ సంస్కర్తలు ఒకరు 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని జన్మించిన ఆయన సమాజంలో నెలకొన్న కుల వివక్ష అంటరానితనం మూఢనమ్మకాలు సామాజిక అసమానతులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు మహిళలకు విద్య ఎంతో అవసరమని గుర్తించి తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యా కోసం పాఠశాలన్ని ప్రారంభించారు అన్నగారిన వర్గాలకు విద్య అందించేందుకు విశేష కృషి చేశారు సమాజంలో ప్రతి ఒక్కరి సమాన హక్కులు గౌరవం కలగాలని జీవితాంతం పోరాడాడు విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆయన చేసిన సేవలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు 1890 నవంబర్ న 28 ఆయన మరణించాడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయమైన సమానార్థం విద్య సామాజిక న్యాయం సాధించడమే ఆయనకు మనము అందించే నిజమైన నివాళి అని అంజయ్య యాదవ్ కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొత్తూరు మండల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ మాజీ వైస్ చైర్మన్ డోల రవీందర్ మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీను మాధవరం నరసింహ గౌడ్ సోమ్లా నాయక్ అనిత శ్రీనివాస్ గౌడ్ మాధవి గోపాల్ గౌడ్ మాజీ ఎంపీటీసీ జంగగల కృష్ణయ్య టిఆర్ఎస్ పార్టీ మండల సీసీఎల్ అధ్యక్షుడు దేశాల జైపాల్ టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగగల శివకుమార్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి శ్రీనివాసరెడ్డి కర్రెల లక్ష్మయ్య జోగి బాలరాజ్ సాకలి సుధాకర్ శ్రీనివాస్ చారి కమ్మరి వెంకటేష్ ఓం ప్రకాష్ చారి కిషన్ నాయక్ రవి నాయక్ సిటీ కేబుల్ వెంకటేష్ బండి కృష్ణ శ్రీనివాస్ ముదిరాజ్ ఎరుకలు విష్ణు పేపర్ యాదయ్య నరసింహ బండి శ్రావణ్ యాదవ్ మేకల రాఘవేందర్ యాదవ్ జంగగల ప్రవీణ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భూభారతి రీ-సర్వేను పారదర్శకంగా, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి

- రైతుల సమక్షంలోనే భూముల హద్దుల నిర్ధారణ, కొలతలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సికె.న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:జిల్లాలో భూభారతి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ అధికారులతో రీ-సర్వే పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా సర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ రికార్డుల్లో పారదర్శకత, కచ్చితత్వం తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో ప్రతి దశను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో భూముల కొలతలు చేపట్టే ముందు సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందించాలని, రైతుల సమక్షంలోనే భూముల సరిహద్దులను నిర్ధారించి కొలతలు చేపట్టాలని స్పష్టం చేశారు. సర్వే సమయంలో రైతుల అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా భూ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం చేపడుతున్న సర్వేలో తీసుకునే జాగ్రత్తలే భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా నివారించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిత సమయంలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, ప్రతిరోజూ సర్వే పనుల పురోగతిని సమీక్షించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని, సర్వే సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.రీ-సర్వే ప్రక్రియపై రైతులు, ప్రజల్లో ఎలాంటి అపోహలు, సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చిత్రు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, ఏవో వర్ణ, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రెవెన్యూ, భూ రికార్డులు, సర్వే శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలతో పాటు సత్వర న్యాయం అందించడమే అంతిమ లక్ష్యం.

- పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో పనిచేసినప్పుడే బాధితులకు సకాలంలో న్యాయం.
- ప్రతి కేసులో నేరస్తులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలి.
- పెండింగ్ వారెంట్లు, సమన్ల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- పోలీసు, న్యాయ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.




సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :శనివారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు న్యాయమూర్తులతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసు, న్యాయ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు, ఎస్‌హెచ్‌ఓలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, డీఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరియు న్యాయమూర్తుల మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడటమే పోలీసుల అంతిమ లక్ష్యమని తెలిపారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ప్రతి కేసులో దర్యాప్తు నాణ్యత ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని, నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా ఆధారాలను సేకరించి కేసులను పటిష్టంగా కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించారు. సమావేశంలో ప్రధానంగా రిమాండ్ కేసుల్లో పాటించాల్సిన వివిధ విధానాలు, రిమాండ్‌కు సంబంధించిన కారణాలు, అరెస్టు మరియు రిమాండ్ విషయంలో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలు, అరెస్టు సమయంలో నిందితుడి సంతకం, తేదీ, సమయం నమోదు వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యమైన కేసుల్లో నిందితుల రిమాండ్ కోరే సమయంలో స్టేషన్ హౌస్ అధికారులు న్యాయస్థానానికి సరైన కారణాలు, ఆధారాలతో వివరించాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు సమన్వయంతో పనిచేస్తే కేసుల నిర్వహణలో పొరపాట్లను నివారించవచ్చని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వారెంట్లు, సమన్ల జారీ, అమలుపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సులభంగా, వేగంగా న్యాయం అందించే విధానాలను అనుసరించాలని, సమాజ రక్షణతో పాటు సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో న్యాయమూర్తులు:
1. ఎస్. తేజస్విని, స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, పీసీఆర్ కోర్టు.
2. పి. మౌనిక, సీనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్.
3. సీహెచ్. దివ్యవాణి, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెకండ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్.
ఈ సందర్భంగా పాల్గొన్న ముగ్గురు న్యాయమూర్తులను జిల్లా ఎస్పీ, మహిళా డిఎస్పీ అధికారులచే ప్రత్యేకంగా సన్మానించి బహుమతి ప్రధానం చేసి సత్కరించారు.ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, నూతన శిక్షణా డీఎస్పీలు సామ సాత్విక, సిద్ధోజి రాణి, ఆర్. ఆదిత్య, నాతి యువిక మిత్ర, పోలీసు అధికారులు,జిల్లా పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్లు తదితరులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా వెనుక ఉన్న సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**బీజేపీ నాయకుడు కుంజా సంతోష్ డిమాండ్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 28,
గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు కుంజా సంతోష్ పోలీసులను డిమాండ్ చేశారు. భూమాత, కన్నతల్లి రూపాలతో పాటు గోమాత రూపంలోనూ దుర్గామాతను పూజించే భారతీయ సంస్కృతిలో గోవులను హింసిస్తూ అక్రమంగా తరలించడం అత్యంత దారుణమైన చర్యగా ఆయన అభివర్ణించారు.
గత ఏడు రోజులుగా పగలు, రాత్రి నిరంతరం నిఘా ఉంచి, శనివారం ఉదయం 17 గోవులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించిన విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), భజరంగ్ దళ్ సభ్యులు పతకమూడి లక్ష్మణ్, మేకల సిద్ధార్థ, జల్లి వెంకట్, పొదిలి శేషకర్ణ, పులిపాటి గణేష్‌లను కుంజా సంతోష్ అభినందించారు.
చర్ల ప్రాంతం నుంచి జరుగుతున్న గోవుల అక్రమ రవాణా, ఈ వ్యవహారంలో కొందరు విలేకరులు, ప్రజాప్రతినిధుల పాత్రపై, అలాగే భద్రాచలం పరిసర ప్రాంతాల్లో గోవులను హింసిస్తూ ఎడ్లబండ్ల ద్వారా సాగిస్తున్న ఇసుక అక్రమ రవాణాపై గతంలోనే డీఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.
ఈ అక్రమ రవాణా వ్యవహారంలో కేవలం వాహనాల డ్రైవర్లపైనే చర్యలు తీసుకోకుండా, దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి పీడీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ గ్రామపంచాయతీ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా గోవుల రవాణా జరుగుతున్నట్లు ఆరోపిస్తూ, అటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.
భద్రాచలం పట్టణంలో స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సూచించారు. వాహనాల లోపల ఉన్న సరుకును పై నుంచి గుర్తించగల ఆధునిక కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పోలీసులను కోరారు.
శ్రీరాముని పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో భారతీయ సంస్కృతికి ప్రతీకలైన గోవుల సంరక్షణకు రాజకీయ పార్టీల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామని కుంజా సంతోష్ స్పష్టం చేశారు. అవసరమైతే గో సంరక్షణ కోసం ఉద్యమాలు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, ములిశెట్టి రామ్మోహన్ రావు, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బినామీ పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిచి, ఫోర్జరీ, చీటింగ్‌కు పాల్పడిన ప్రముఖ వ్యాపారవేత్త అరెస్ట్, రిమాండ్.

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్**

కర్మాగారంలో పనిచేసే కార్మికుల ఆధార్, పాన్ కార్డులు తీసుకుని వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిచి కోట్లాది రూపాయల లావాదేవీలు.

ఆదాయపు పన్ను ఎగవేతకు బినామీ ఖాతాలను వినియోగించి ప్రభుత్వాన్ని, కార్మికులను మోసం చేసిన నిందితులు.

ఒక నిందితుడు రిమాండ్.. పరారీలో మరో నిందితుడు.

ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

నిందితుల వివరాలు:

-1: రాజ్ కుమార్ మిట్టల్ ఏ రాజీవ్ కుమార్ మిట్టల్ ఏ గోరే సెట్(55), ం/శీ రఘునాథ్ మిట్టల్, నివాసం భుక్తాపూర్, ఆదిలాబాద్. (రిమాండ్)

-2: సంజీవ్ కుమార్ మిట్టల్ (54), ం/శీ రఘునాథ్ మిట్టల్, నివాసం భుక్తాపూర్, ఆదిలాబాద్. (పరారీలో ఉన్నాడు)



ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాజ్ కుమార్ మిట్టల్ తన సోదరుడు సంజీవ్ కుమార్ మిట్టల్‌తో కలిసి బినామీ పేర్లతో బ్యాంకు ఖాతాలు తెరిచి, ఫోర్జరీ, చీటింగ్‌కు పాల్పడిన కేసులో రాజ్ కుమార్ మిట్టల్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.

వివరాల్లోకి వెళితే.. నిందితులు తమ వ్యాపార సంస్థల ఆర్థిక లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు తెలియకుండా ఉంచి పన్ను ఎగవేయాలనే ఉద్దేశంతో తమ వద్ద పనిచేసే కార్మికులైన పెర్క భూమన్న, అలువాల అనిల్ కుమార్ సుధాకర్, మాదస్తువార్ సంతోష్, రమాకాంత్ కేంద్రే, గోదం గజానన్ తదితరులను నమ్మించి వారి ఆధార్, పాన్ కార్డులు సేకరించారు. వారి సంతకాలను ఖాళీ కాగితాలపై తీసుకుని శ్రీ రేణుకా మాత మల్టీ స్టేట్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ఆదిలాబాద్‌లో వారి పేర్లపై బ్యాంకు ఖాతాలు తెరిచారు.

అనంతరం ఖాతాదారుల చెక్‌బుక్‌లను తీసుకుని ఖాళీ చెక్కులపై వారి సంతకాలు సేకరించి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. సదరు బినామీ ఖాతాల ద్వారా తమ వ్యాపార సంస్థలకు సంబంధించిన కోట్లాది రూపాయల లావాదేవీలు నిర్వహిస్తూ ఆదాయపు పన్ను శాఖకు ఆర్థిక లావాదేవీల వివరాలు తెలియకుండా జాగ్రత్తపడ్డారు.

ఈ క్రమంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సుమారు నాలుగు సంవత్సరాల క్రితం వ్యాపార సంస్థలపై తనిఖీలు నిర్వహించగా, పన్ను బకాయిలను చెల్లిస్తామని నిందితులు హామీ ఇచ్చారు. అయినప్పటికీ చెల్లింపులు చేయకుండా కాలయాపన చేశారు. 2022 జూలై 29న ఆదాయపు పన్ను శాఖ నుంచి సంబంధిత కార్మికులకు నోటీసులు అందడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

పెర్క భూమన్న పేరుతో నిర్వహించిన బ్యాంకు ఖాతాలో 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.5,16,41,322, 2014-15లో రూ.1,94,27,504 లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. అదేవిధంగా పలువురు కార్మికుల ఖాతాల ద్వారా 2012-13 నుంచి 2015-16 వరకు మొత్తం సుమారు రూ.8.55 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు వెల్లడైంది.

తన సొంత బ్యాంకు ఖాతా కూడా ఫ్రీజ్ కావడంతో, తన అకౌంట్లో ఉన్న రెండు కోట్ల నగదును వాడుకోకుండా పోవడంతో బాధితుడు పెర్క భూమన్న నిందితులను నిలదీయగా, సమస్యను పరిష్కరిస్తానని నమ్మిస్తూ మోసం చేసినట్లు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు రాజ్ కుమార్ మిట్టల్‌ను అదుపులోకి తీసుకొని, ఈరోజు నిందితుని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు . విచారణలో నేరానికి సంబంధించిన ఆదాయపు పన్ను శాఖ పత్రాలు, ఒక ఆపిల్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో నిందితులపై భ్రూజ సెక్షన్లు 409, 420, 464, 465, 467, 468, బినామీ లావాదేవీల నిషేధ చట్టం-1988 సెక్షన్ 53, ఆదాయపు పన్ను చట్టం-1961 సెక్షన్ 276(జ) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ బి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# సుజాతనగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం సిమెంట్ బల్లాల ఏర్పాటు

**ప్రజలు కూర్చొని సేదతీరేందుకు దేవాలయాలు, పలు ఖాళీ ప్రదేశాల్లో బల్లాల ఏర్పాటు**




**జీ9 న్యూస్ తెలుగు -- నవంబర్ 28:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని కార్పొరేషన్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సుజాతనగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని పలు దేవాలయాల వద్ద, ఇతర ఖాళీ ప్రదేశాల్లో ప్రజలు కూర్చొని సేదతీరేందుకు వీలుగా దాతల సహకారంతో ఈ బల్లాలను ఏర్పాటు చేశారు.కంచర్ల కామేశ్వరరావు -- రమాదేవి, చల్లగుండ్ల నరేష్ కుమార్ -- విదిష, ఉబ్బనపల్లి ప్రసాద్ -- కృష్ణవేణి దంపతులు తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం సిమెంట్ బల్లాలను అందజేశారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రముఖుల సమక్షంలో శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం శివాలయం ప్రధాన పూజారి చొప్పకట్ల సాయి మనోహర్ శర్మ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి సిమెంట్ బల్లాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుజాతనగర్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుంటామని తెలిపారు. ప్రజా సమస్యలను, వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తమ సహకారం, ఆదరణ అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, శ్రేయోభిలాషులకు సుజాతనగర్ ప్రెస్ క్లబ్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చల్లగుండ్ల నరేష్ కుమార్, ఉపాధ్యక్షుడు తుంపురి శ్రీనివాసరావు, కార్యదర్శి రహీం పాషా, సహాయ కార్యదర్శి బత్తుల రవికాంత్, కన్వీనర్ ఉబ్బనపల్లి ప్రసాద్, గౌరవ సలహాదారు జక్కుల, పాల్గణ ప్రచార కార్యదర్శి కత్తి బాలకృష్ణ, సభ్యులు ఎస్.కె. అజ్మత్ పాషా, డి. లక్ష్మణ్, దండు వెంకటేష్, సిలివేరు నవీన్, సంగు రాజేష్, చిట్టూరి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చింతకాని పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఖమ్మం పోలీస్ కమిషనర్




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని పోలీస్ స్టేషన్‌ను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు కేసు ఫైళ్లను తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు తీరును సమీక్షించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న చింతకాని ఎస్సై జి. నరేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించిన కమిషనర్, వారు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విధులు నిర్వహిస్తున్నారని అభినందించారు. ఎస్సై నరేష్ మరియు సిబ్బంది పనితీరును ప్రశంసిస్తూ వారికి రివార్డులు ప్రకటించారు. పోలీస్ స్టేషన్‌లో క్రమశిక్షణ, కేసుల దర్యాప్తు, ప్రజలకు అందిస్తున్న సేవలపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## కుటుంబాన్ని పరామర్శించిన ఆడేగజేందర్

- **మాజీ సర్పంచ్ గస్కంటి రవి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ**
- **ఇంచార్జి ఆడే గజేందర్**



**సికె.న్యూస్. నేరడిగొండ:**నేరడిగొండ మండలం గుత్పల గ్రామ మాజీ సర్పంచ్ గస్కంటి రవి ఇటీవల రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ రోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం గస్కంటి రవి చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఆయన వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తిత్రే నారాయణ్ సింగ్, దావుల భోజన్న,గుత్పల ఉప సర్పంచ్,మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు లింగంపెల్లి సురేష్,గస్కంటి కిష్టయ్య,గొదం జుగెందర్,గంగయ్య,నాగరాజ్ ,యండి సద్దాం,మౌలానా,గాజుల అంజయ్య,రాం లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

## నూతనంగా ప్రభుత్వం మంజూరైన పింఛన్దారులు ఘనంగా సంబరాలు...



**సికె.న్యూస్. అదిలాబాద్**

పింఛను డబ్బులను చేతిలో చూపిస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు...

సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో సాంగిడి గ్రామంలో సంబరాలు...

ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సాంగిడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పింఛన్లు మంజూరు చేసిన లబ్ధిదారులతో శనివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.ఈ సందర్భంగా కొత్తగా పింఛన్లు పొందిన లబ్ధిదారులు తమకు ప్రభుత్వం నుంచి అందిన పింఛను డబ్బులను చేతిలో చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పింఛను మంజూరు కావడంతో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యుల్లో సంతోషం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన పేదలు,వృద్ధులు,దివ్యాంగులు,ఇతర పింఛనుదారులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.ప్రతి నెలా అందే పింఛను సొమ్ము వృద్ధులు,దివ్యాంగులకు మందులు,నిత్యావసర వస్తువులు, ఇతర కుటుంబ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కొత్తగా పింఛన్లు పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, పింఛన్లు మంజూరైన సందర్భంగా సంబరాలు నిర్వహించిన సామ రూపేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిమ్మ శేఖర్,వార్డు సభ్యులు మంచికంటి సాయి,వినోద్,మంచికంటి ఉషన్న,గెడం సతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ నర్సారెడ్డి,లాస్మన్న దయాకర్ పటేల్,సుధాకర్,ప్రకాష్,రవీందర్ పటేల్,మారుతి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం పేదల నిరీక్షణ

- **కోమట్లగూడెం నిరుపేదల గోడు పట్టించుకోండి**
- **అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలి: సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని: సొంతింటి కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న బత్తుల ఉపేంద్ర కుటుంబంతో పాటు మరికొంతమంది నిరుపేద కుటుంబాలకు ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం పేదలకు సొంత గూడు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అర్హులైన అనేక కుటుంబాలు మంజూరు కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఎలాంటి రాజకీయ, ఇతర వివక్షకు తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జితేందర్‌రెడ్డి అన్నారు. పేదల సొంతింటి కలను కాగితాలకే పరిమితం చేయకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బత్తుల ఉపేంద్ర కుటుంబంతో పాటు ఇల్లు లేని ఇతర అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పేద కుటుంబానికి సొంత గూడు కల్పించడం సంక్షేమ ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వేముల జానకిరాములు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి తదితరులు ఉన్నారులి

# కళాకారులకు ఇచ్చిన 1,000 ఉద్యోగాల హామీ ఏమైంది? తక్షణమే నెరవేర్చాలి

**దప్పు కళాకారుడు అమరవరపు సతీష్ డిమాండ్**

**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**

మూడేళ్లు గడుస్తున్నా నెరవేరని సీఎం హామీ. నిరుద్యోగ కళాకారుల్లో నిరాశ

– సాంస్కృతిక సారథిలో అసలైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి

– సీఎం రేవంత్ రెడ్డికి సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్

దప్పు కళాకారుడు అమరవరపు సతీష్ విజ్ఞప్తితెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కళాకారులకు 1,000 ఉద్యోగాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి మూడేళ్లు గడుస్తున్నా అమలు కాలేదని, దప్పు కళాకారుడు అమరవరపు సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ఏర్పడిన దాదాపు మూడేళ్లు గడుస్తున్నా కళాకారులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారని, తెలంగాణ ఉద్యమ సమయంలో కాలికి గజ్జ కట్టి, సంకనా దప్పు వేసుకొని పల్లె పల్లె తిరిగి దప్పులు కొట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను చైతన్యవంతం చేసిన కళాకారులు గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేశారని గుర్తుచేశారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తే తమ జీవితాల్లోనూ వెలుగులు నిండుతాయని ఆశించిన కళాకారులకు నేడు నిరాశే మిగిలిందన్నారు.సాంస్కృతిక సారథిలో ఉద్యోగాల భర్తీ అంశాన్ని ప్రస్తావిస్తూ కళాకారుల సమస్యలను పట్టించుకునే నాయకుడే కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పందించి, తెలంగాణ ఉద్యమంలో నిజాయితీగా పనిచేసిన అసలైన సీనియర్ కళాకారులకు



సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని అమరవరపు విజ్ఞప్తి చేశారు..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు, ఉపాధి కల్పించాలని తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియా గాంధీ రుణం తీర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కళాకారులు తమ వంతుగా కృషి చేశారని తెలిపారు

## బొజ్జ సాయన్న గారిని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

బోథ్: బోథ్ మండలంలోని నిగిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ సాయన్న గారి అన్నయ్య స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ఈ రోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు భోజన్న, మర్లపల్లి ఉప సర్పంచ్ రమేష్,నాయకులు మురళి గౌడ్,యండి సద్దాం,మౌలానా తదితరులు పాల్గొన్నారు

## ఎర్రకుంట తండా చెరువును లిఫ్ట నీళ్ళతో నింపేందుకు కాలువ కోసం మండల తహసిల్దార్ గారికి వినతి పత్రం

వినతి పత్రం అందజేస్తున్నఅడ్వకేట్ చందు అజ్మీర దరవత్ నరసింహ ప్రశాంత్



**చింతలపాలెం సికే న్యూస్ ప్రతినిధి సందీప్ గుగులోతు** మండలం ఎర్రకుంట తండా గ్రామంలో గల ఎర్రకుంట చెరువును నింపేందుకు కావాల్సిన నక్ష కాలువ సర్వే కోసం ఆ గ్రామానికి చెందిన బంజారా నాయకుడు ధరావత్ నరసింహ గారు,అడ్వకేట్ అజ్మీరా చందు మరియు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కణితి ప్రశాంత్ మండల తహసిల్దార్ గారికి దరఖాస్తును ఇచ్చారు.గత రెండు నెలలుగా ఎర్రకుంట చెరువును శివగంగా లిఫ్ట నీళ్ళతో నింపాలని ఎన్నో పోరాటాలు చేస్తున్న అధికారులకు విన్నవించుకున్న పట్టించుకునే నాథుడు లేడని చివరి అస్త్రంగా ఆర్ టి ఐ ను ఆశ్రయించామని నరసింహ చెప్పారు..ఇట్టి కార్యక్రమానికి హాజరైనా ప్రముఖ న్యాయవాది అజ్మీరా చందు మాట్లాడుతూ ఎర్రకుంట చెరువు చుట్టూ ప్రక్కల బోర్లు ఎండిపోవడంతో పశువులకు మేకలు గొర్రెలకు కూడా తాగునీరు లేక తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నాయని కావున వెంటనే ఆర్టిఐ సర్వే ద్వారా కాలువను గుర్తించి వెంటనే కుంటను శివగంగా లిఫ్ట నీళ్ళతో నింపాలని డిమాండ్ చేశారు..ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న చింతలపాలెం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కణితి ప్రశాంత్ మాట్లాడుతూ ఎర్రకుంట చెరువును వెంటనే నింపి రైతులకు సాగునీరు మూగ జీవాలకు త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ జాతిపిత కెసిఆర్ దీక్ష దివాస్ ను విజయవంతం చేయండి

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న వెంకటరెడ్డి



**గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ గుగులోతు :** తెలంగాణ రాష్ట్ర జాతిపిత మహనీయులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు తలపెట్టిన దీక్ష దివాస్ ను గరిడేపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ దిమ్మె దగ్గర విజయవంతం చేయాలని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న ఒక ప్రకటనలో కోరారు తెలంగాణ రాష్ట్రం ఉద్యమ సమయంలో ఉద్యమంలో కెసిఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడు అనే సంకల్పంతో నవంబర్ 29న చేపట్టిన దీక్ష దివాస్ ను గరిడేపల్లి మండల కేంద్రంలో ఉన్న అన్ని గ్రామాల పార్టీ సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పిఎస్ సి ఎస్ చైర్మన్లు డైరెక్టర్లు అనుబంధ సంఘాల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి గ్రామం నుండి తరలివచ్చి ఈ దీక్ష దివాస్ విజయవంతం చేయాలని వారు కోరారు

## ఫూలే ఆశయాల సాధనే నిజమైన నివాళి

తిరుమలాపురంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని నవంబర్ 29** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు బాటలు వేసిన మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే దంపతుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.లి
ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వీరబాబు ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని కులవివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త ఫూలే అని కొనియాడారు. మహిళలకు చదువు నిషిద్ధమైన రోజుల్లో ఎన్నో అవమానాలను ఎదుర్కొని బాలికల విద్య కోసం సావిత్రిబాయి ఫూలే చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఫూలే దంపతుల సేవలను కేవలం జయంతులు, వర్ధంతులకే పరిమితం చేయకుండా ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, మహిళలకు ఆత్మగౌరవం, అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు దక్కేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగుల నాగమణి, నరసింహారావు, కార్యదర్శి కొండపల్లి ఉమారాణి, హెచ్ఎం స్వాతి, ఉపాధ్యాయుడు ప్రీతం, డాక్టర్ సుప్రియ, హెల్త్ సూపర్‌వైజర్ఇస్మాయిల్ అని తెలుగులో రాయవచ్చు. ఏఎన్ఎం బానోత్ రాజ్యం, ఆశా కార్యకర్త చాపలమడుగు రాణి, అంగన్‌వాడీ టీచర్ నాగ సీతారత్నం, తేజావత్ నరసింహారావు, నాయుడు సరోజిని, గోకుల నాగమణి గోగులఅంజమ్మ,వెంకమ్మ,నాగమ్మ ,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వలిగొండ గ్రంథాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి వేడుకలు

### సామాజిక సమానత్వం, విద్యాభివృద్ధికి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు**
**వలిగొండ, నవంబర్ 28:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని గ్రంథాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే కులవివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళలకు విద్య అందించాలనే లక్ష్యంతో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యాభివృద్ధికి పునాదులు వేశారని గుర్తు చేశారు.
అణగారిన వర్గాల అభ్యున్నతి, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం పూలే చేసిన సేవలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా సమానత్వ భావనను పెంపొందించుకుంటూ పూలే చూపిన మార్గంలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో



గ్రంథాలయ చైర్మన్ సోమేశ్, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పల్లెర్ల రామచందర్, బత్తిని వరుణ్, కాంగ్రెస్ జిల్లా యువజన అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్, ప్రజా ఫ్రంట్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల యాదగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాపోలు గోపి, దాసిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు పోలేపాక జానకిరాములు, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కౌడే కృష్ణ, పబ్బు శ్రీకాంత్, ఎమ్మెల్యే స్వామి, కాటన్ గణేష్, పావని, రాజు, పిట్టల ఆంజనేయులు తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, గ్రంథాలయ స

## వలిగొండలో నూతనంగా వెంకటేశ్వర బిగ్ బజార్ ప్రారంభం




ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**సి కె న్యూస్ న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 28** సరసమైన ధరలకు అన్ని వస్తువులు, ఆకర్షణీయమైన డిస్కౌంట్లు అందుబాటులోకి తీసుకొచ్చాం -- షాపు యజమాని కాసుల వెంకన్న గౌడ్వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర బిగ్ బజార్‌ను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని కాసుల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.. బిగ్ బజార్‌లో అన్ని రకాల వస్తువులను సరసమైన ధరలకు, ఆకర్షణీయమైన డిస్కౌంట్లతో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.వలిగొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, వినియోగదారులు వెంకటేశ్వర బిగ్ బజార్‌ను సందర్శించి తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయాలని మీడియా ద్వారా కోరారు. నాణ్యమైన వస్తువులను తక్కువ ధరలకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు, అభిమానులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను యుద్ధంలా భావించండి..

### ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదల కవచంగా చేసుకోండి.

- రేపటి పరీక్ష మీ విజయానికి పునాది కావాలి,
- ఎస్సై ఉద్యోగానికి ప్రిలిమ్స్ పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు అల్ ది బెస్ట్
- మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలతభాగ్యరాజ్,



**సీ కే న్యూస్ చేగుంట:**ఎన్నో రోజుల కష్టం, మరెన్నో రాత్రులు నిద్రలేని చదువు.. రేపు మీ విజయానికి పునాది కావాలి అని మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ గారు ఎస్సై ప్రిలిమ్స్ పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు మనోధైర్యం కల్పించారు. ఈనెల 29న ఎస్సై ఉద్యోగాలకు ప్రిలిమినరీ పరీక్ష ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షను యుద్ధంలా భావించండి.. ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా, పట్టుదలను కవచంగా చేసుకోండి.ప్రశ్నపత్రం కఠినంగా ఉన్నా.. మీ సంకల్పం దానికంటే బలంగా ఉండాలి.ఒక్క పరీక్ష మీ జీవితాన్ని నిర్ణయించదు.. కానీ మీ జీవితాన్ని మార్చే అవకాశం మాత్రం ఇదే కావచ్చు అని ప్రోత్సహించారు. మీ తల్లిదండ్రుల ఆశలు, మీ కుటుంబం కలలు, మీ కష్టం... అన్నీ మీ విజయానికి స్ఫూర్తిగా నిలవాలి.తొందరపడకుండా, ప్రశాంతంగా ఆలోచించి, తెలిసిన ప్రశ్నలకు ఆత్మవిశ్వాసంతో సమాధానాలు రాయండి.ఖాకీ యూనిఫాం కేవలం ఉద్యోగం కాదు.. అది బాధ్యత, క్రమశిక్షణ, సమాజానికి సేవ చేసే అవకాశం.మీ కలల కోసం మీరు చేసిన పోరాటానికి రేపటి పరీక్ష తొలి విజయసంకేతం కావాలి. మీ కల నెరవేరాలి... మీ కష్టం ఫలించాలి..
మీ విజయం కోసం మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.

## సాకలి డొంక బీటీ రోడ్డు నిర్మాణానికి అడుగులు

### రైతుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**పాతర్లపాడు గ్రామ రైతుల చిరకాల కోరిక అయిన సాకలి డొంక రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి.
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు పొద్దుటూరు గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా పాతర్లపాడు గ్రామ రైతులు కలిసి పాతర్లపాడు నుంచి నాగులవంచ మీదుగా చింతకాని రైల్వే అండర్ బ్రిడ్జి వరకు సాకలి డొంక రోడ్డు నిర్మాణానికి బీటీ రోడ్డు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.
రైతుల విజ్ఞప్తిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేట్లు సిద్ధం చేయించాలని ఆదేశాలు జారీ చేశారు.
ఈ నేపథ్యంలో శనివారం రాంబాబు జేఈ గారు గ్రామ రైతులతో కలిసి సాకలి డొంక రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయాలను రూపొందించే ప్రక్రియ చేపట్టారు.
ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పాతర్లపాడు గ్రామ రైతులకు వ్యవసాయ పనులకు, రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతుల చిరకాల సమస్య పరిష్కారం దిశగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి



విక్రమార్క గారికి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:
మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాదరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొర్రా శేషగిరి, గ్రామ కాంగ్రెస్ నాయకులు మద్దినేని నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చిన్నబ్బాయి, పోనాటి బాబు, తెలుగుదేశం గ్రామ అధ్యక్షుడు తాళ్లూరి శేషయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు, గ్రామ రైతులు వడ్డబోయిన మంగయ్య, సామినేని శ్రీను, అమరబోయిన చిన్న బసవయ్య, వేల్పుల నాగేశ్వరరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి -- ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోండి



నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా

వనపర్తి, నవంబర్ 28: మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా హానికరమని పేర్కొన్నారు.
నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా యువతలో మత్తు పదార్థాల వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని, విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ల నమోదు కార్యక్రమంతో పాటు నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభియాన్ పోస్టర్లను విడుదల చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మత్తు రహిత సమాజమే లక్ష్యమని, నషా ముక్త్ భారత్ అభియాన్ మనందరి బాధ్యత అని తెలిపారు.
కార్యక్రమంలో డీఈఓ యాదయ్య, డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పోతుల అమరేందర్, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఎల్లా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు బాల లింగయ్య, మీషేక్, మధు తదితరులు పాల్గొన్నారు.
జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పోతుల అమరేందర్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు అవగాహన సదస్సులు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్య సాధనకు రెడ్ క్రాస్ వాలంటీర్లు విస్తృతంగా కృషి చేస్తారని పేర్కొన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి ద్వారా జారీ.

## లింగరాజుపల్లిలో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**అనారోగ్య బాధిత కుటుంబానికి రూ.52 వేలు ఆర్థిక సాయం.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 28 :**వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) చెక్కును పంపిణీ చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.గత సంవత్సరం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన గ్రామానికి చెందిన బైరు శ్రీశైలానికి మంజూరైన రూ.52,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆయన కుమారుడు బైరు లింగస్వామికి గ్రామ శాఖ అధ్యక్షుడు బోడిగే నర్సింహా గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలిగపల్లిలో గ్రామపంచాయతీ, మహిళా సమైక్య భవనాలకు భూమిపూజ

**గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, మహిళా సమైక్య భవనానికి రూ.10 లక్షలు**




ఉలిగపల్లి: జోగులాంబ గద్వాల జిల్లా ఉలిగపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనం, మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు.గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి వీజీ రామ్‌జీ నిధుల కింద రూ.20 లక్షలు, మహిళా సమైక్య భవన నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించారు. మొత్తం రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రెండు భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులు, మహిళలు, గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉలిగపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి, తిప్పన్న, మాజీ ఎంపీటీసీ పోలీస్ తిమ్మప్ప, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, దాసరపల్లి సర్పంచ్ వెంకటేష్, డి. అమరవాయి సర్పంచ్ తుమ్మ కృష్ణారెడ్డి, పెద్దపల్లి అజయ్, మల్దకల్ ఎస్సై కొండా శ్రీహరి, రైతులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు

- **శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన**
- **పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**
- **మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు**



**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 28:**షాద్ నగర్ పట్టణంలోని జానంపేట శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు,అలాగే శివాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దైవ భక్తి, ఆధ్యాత్మిక చింతన పెరగాలని ఆకాంక్షించారు. దైవ భక్తి వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభించడంతో పాటు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు, షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ చింటూ ప్రతాప్ రెడ్డి,మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు రాజశేఖర్ రాజ్,చించోడ్ కంటెస్టెడ్ సర్పంచ్ బాల్‌రాజ్,ప్రముఖ పాత్రికేయులు మోహన్ రెడ్డి మరియు నాయకులు భూపాల్,ఏం సాని శ్రీనివాస్,దినేష్ సాగర్,శివ చారీ,హన్మారి రాజు,కాటా సుధీర్, మధు సుధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భద్రతకు షీ టీం అండగా ఉంటుంది -- వేధింపులకు గురైతే భయపడకుండా ఫిర్యాదు చేయాలి




**మహబూబాబాద్, నవంబర్ 28:**మహిళలు, బాలికల రక్షణ, భద్రతకు పోలీస్ శాఖ నిరంతరం అండగా ఉంటుందని, ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ అంజలి, షీ టీం ఎస్ఐ సునంద సూచించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ పి. శబరిష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, షీ టీం సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు షీ టీం విధులు, సేవలు, ఫిర్యాదు చేసే విధానాలను వివరించారు. బాధితులు ఇచ్చే ఫిర్యాదుల వివరాలను గోప్యంగా ఉంచి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహబూబాబాద్ షీ టీం నంబర్ 8712526935కు ఫిర్యాదు చేయవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు కాల్ చేయాలని సూచించారు.
సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అవసరం
సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను తెరవవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.
భరోసా కేంద్రం, ఏహెచ్‌టీయూ సేవలపై అవగాహన
మానవ అక్రమ రవాణా నివారణలో ఏహెచ్‌టీయూ విభాగం పాత్రను, మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే నేరాల బాధితులకు భరోసా కేంద్రం అందించే న్యాయ, వైద్య, మానసిక సహాయ సేవలను వివరించారు. మహిళలు, బాలికల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, వేధింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అంజలి, షీ టీం ఎస్ఐ సునంద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయ బృందం, సుమారు 700 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. షీ టీం సిబ్బంది పార్వతి, ప్రవళిక, ఏహెచ్‌టీయూ ఏఎస్ఐ రాజు, అరుణ, భరోసా కేంద్రం సిబ్బంది మౌనిక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే



- **పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**
- **షాద్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు**

**షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే చేసిన సామాజిక సేవలను, విద్యాభివృద్ధికి ఆయన అందించిన కృషిని స్మరించుకున్నారు. మహిళా విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన జీవితాన్ని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని కొనియాడారు భారతదేశం లోనే గొప్ప సంఘ సంస్కర్తలు ఒకరు 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని జన్మించిన ఆయన సమాజంలో నెలకొన్న కుల వివక్ష అంటరానితనం మూఢనమ్మకాలు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు మహిళలకు విద్య ఎంతో అవసరమని గుర్తించి తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్యా కోసం పాఠశాలన్ని ప్రారంభించారు అణగారిన వర్గాలకు విద్య అందించేందుకు విశేష కృషి చేశారు సమాజంలో ప్రతి ఒక్కరి సమాన హక్కులు గౌరవం కలగాలని జీవితాంతం పోరాడాడు విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన మహానీయుడు జ్యోతిరావు పూలే ఆయన చేసిన సేవలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు ఆయన 1890 నవంబర్ న 28 ఆయన మరణించాడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయమైన సమానార్థం విద్య సామాజిక న్యాయం సాధించడమే ఆయనకు మనము అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణాకర్ జెఎసి చైర్మన్ జనార్ధన్ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ తెలంగాణ పంచాయతీ రాజు ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ హరినాథ్ రెడ్డి కాంగ్రెస్ ఎస్సీ విభాగం నియోజకవర్గం చైర్మన్ జాశీగారి రవి పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీం దంగు శ్రీను యాదవ్ వెల్లిజర్ల గ్రామ సర్పంచ్ బాబు నాయక్ జయసి నాయకులు కాశన్న వెంకటయ్య నరసింహులు రమేష్ నర్సింలు బి కృష్ణ అర్జున్ కుమార్ అర్జున్ జెసి శేఖర్ అప్ప రమేష్ శంకర్ వెంకటేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కన్న బిడ్డలను కడ తీర్చిన కసాయి తల్లి

- **కన్నతల్లి ఒడిలో పెరగాల్సిన పసికందులు.. సంపులో విగతజీవులయ్యారు!**
- **కుటుంబ కలహాల నేపథ్యంలో ముగ్గురు చిన్నారుల మృత్యువాత**
- **రెండేళ్ల పాప.. ఎనిమిది నెలల కవలలు.. ఒకే కుటుంబంలో తీరని విషాదం**
- **పిల్లలతో కలిసి సంపులో దూకిన తల్లి.. ప్రాణాలతో బయటపడిన వైనం**
- **కేశంపేట మండలం తొమ్మిదిరేకులలో హృదయవిదారక ఘటన**



**షాద్ నగర్ నియోజకవర్గ కేశంపేట సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 28:**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో చోటుచేసుకున్న ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేస్తోంది. అమ్మ ఒడిలో ఆడుకోవాల్సిన ముగ్గురు చిన్నారులు నీటి సంపులో విగతజీవులుగా మారడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కన్నతల్లి బిడ్డల పాలిట మృత్యుపాశంగా మారింది. కడుపులో పెట్టి కాపాడుకోవాల్సిన తల్లి చిన్నారులను సంపులోకి నేటి తాను ఆత్మహత్య ప్రయత్నం చేసింది.
పసిప్రాయంలోనే ముగ్గురు చిన్నారులను ఒకేసారి మృత్యువు కబళించడంతో ఆ చిన్నారుల కుటుంబంలో కన్నీరు మున్నీరుగా విలపించే పరిస్థితి నెలకొంది.
గ్రామానికి చెందిన చందు అలియాస్ చెన్నయ్య, శ్రీవర్ష దంపతుల మధ్య కుటుంబ కలహాలు చోటుచేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన శ్రీవర్ష తన ముగ్గురు ఆడపిల్లలను ఇంట్లోని నీటి సంపులో పడేసి, తాను కూడా అందులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోగా, తల్లి ప్రాణాలతో బయటపడింది. మృతి చెందిన చిన్నారుల్లో రెండేళ్ల ప్రియాంకతో పాటు కేవలం ఎనిమిది నెలల వయస్సున్న కవలలు ప్రిన్సి, ప్రీతి ఉన్నారు. లోకం తెలియని ఆ పసికందులు ఏం పాపం చేశారో.. కన్నవారి మధ్య కలహాల పర్యవసానంగా పసిప్రాణాలు గాలిలో కలిసిపోయాయనే వార్త స్థానికులను కలచివేస్తోంది. నిన్నటి వరకు ఇంట్లో చిరునవ్వులు చిందించిన చిన్నారులు.. నేడు విగతజీవులుగా మారడంతో ఆ కుటుంబంలో తీరని శోకం అలుముకుంది. ఈ హృదయవిదారక ఘటనతో తొమ్మిదిరేకుల గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. కన్న బిడ్డలను కడతెరిచిన తల్లిని కేశంపేట పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామంలో ఉద్రిత్త పరిస్థితులు నెలకొన్నాయి పిల్లలను పొట్టలో పెట్టుకున్న తల్లిపై దాడి చేసేందుకు గ్రామస్తులు ఆగ్రహం కనబరిచారు పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఆమెను భద్రత మధ్య స్టేషన్ కు తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, కారణాలపై పోలీసుల దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్

## మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు.

- **షీ టీం అవగాహన కార్యక్రమంలో వెలుగులోకి వచ్చిన ఘటన.**
- **ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఆదిలాబాద్ రూరల్ పోలీసులు.**
- **ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా**




ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వ్యక్తి విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు షీ టీం దృష్టికి వచ్చింది.
ఈ నెల 27న షీ టీం సభ్యులు పాఠశాలలో నిర్వహించిన గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థినులు తమకు ఎదురైన ఇబ్బందులను షీ టీం సభ్యులకు తెలియజేశారు. దీంతో షీ టీం ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై క్రైమ్ నంబర్ 460/2026 కింద దీఓ సెక్షన్ 75, పోక్సో చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
నిందితుడి వివరాలు:
పొన్నారి మహేశ్వర్ ఏ మహేష్ (56), ం/శీ పొన్నారి ఆనందం, ఆదిలాబాద్.విద్యార్థుల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు తమకు ఎదురయ్యే వేధింపులు లేదా ఇబ్బందులను నిర్భయంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని రూరల్ సీఐ రహీం పాషా సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వి. విష్ణువర్ధన్, షీ టీం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దారమళ్ళ వారి పెళ్లి సందడి



**మధిర నవంబర్ 28(సికె న్యూస్ )**
మధిర ఎస్సీ కాలనీ 12వ వార్డు నివాసులు పెద్దలు దారమళ్ళ రాంబాబు లక్ష్మీ , కుమారుడు వివాహమునకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్ రావునూతన వధూవరులు సుధీర్ కుమార్ రోజు మెర్రీ లను ఆశీర్వదించినారు

# మధిర గడ్డపై రాజకీయ ఉత్కంఠ!

- డీలిమిటేషన్ ప్రకటనతో ఆశావహుల్లో కొత్త ఆశలు.. నాయకుల్లో లెక్కల జోరు!
- మారనున్న నియోజకవర్గాల భౌగోళిక స్వరూపం?
- జిల్లాలో మరో రెండు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం?




**మధిర నవంబర్ 28(సికె న్యూస్)**
– ఎర్రుపాలెం, బోనకల్లు, మధిర మండలాలతో పాటు మధిర మున్సిపాలిటీ కలిపి కొత్త మధిర నియోజకవర్గం ఏర్పాటుపై చర్చ!
– జనరల్‌గా మారుతుందా? ఎస్సీ రిజర్వుడు స్థానంగానే కొనసాగుతుందా?
– రిజర్వేషన్ల మార్పులపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ
– ఆశావహుల రాజకీయ వ్యూహాలకు పదును
– స్థానిక నాయకత్వానికి అవకాశం దక్కుతుందా?
– సామాజిక వర్గాల వారీగా రాజకీయ సమీకరణాలు!

డీలిమిటేషన్ ప్రకటన నేపథ్యంలో మధిర నియోజకవర్గ రాజకీయాల్లో అప్పుడే ఆసక్తికర చర్చలు మొదలయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మధిర రాజకీయ ముఖచిత్రం ఎలా మారుతుంది? ప్రస్తుత ఎస్సీ రిజర్వుడు స్థానం జనరల్‌గా మారుతుందా? లేక యథావిధిగా కొనసాగుతుందా? అనే అంశాలపై రాజకీయ నాయకులు, ఆశావహులు తమదైన శైలిలో విశ్లేషణలు, అంచనాలు వేస్తున్నారు.

జిల్లాలో అసెంబ్లీ స్థానాలు మరో రెండు పెరిగే అవకాశం ఉందన్న చర్చల నేపథ్యంలో ఎర్రుపాలెం, బోనకల్లు, మధిర మండలాలతో పాటు మధిర మున్సిపాలిటీని కలిపి కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేసే అవకాశంపై కూడా రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే నియోజకవర్గాల తుది స్వరూపం, రిజర్వేషన్లపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఇక మరోవైపు మధిరలో ఎప్పుడూ లేని విధంగా వివిధ సామాజిక వర్గాల రాజకీయ సమీకరణాలపై ఆసక్తి పెరుగుతోంది. రాజకీయాలకు అతీతంగా మాల, మాదిగ సామాజిక వర్గాల కుల సంఘాల వనభోజన కార్యక్రమాలు, ఐక్యతా సమావేశాలు కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

మధిర నియోజకవర్గం జనరల్ స్థానంగా మారితే పోటీ చేయాలనే ఆశతో ఉన్న నేతల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అదే సమయంలో స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత దక్కుతుందా? వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు బరిలో నిలుస్తారా? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

మధిర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలుకానుందా? రిజర్వేషన్ల మార్పుతో పాత సమీకరణాలు తలకిందులవుతాయా? లేక ప్రస్తుత రాజకీయ పరిస్థితులే కొనసాగుతాయా?

ఈ ప్రశ్నలకు సమాధానం డీలిమిటేషన్ ప్రక్రియతోనే తేలనుంది.

మధిర నియోజకవర్గ ఆశావహులు ఎవరు? ఏ సామాజిక వర్గం నుంచి ఎవరెవరు పోటీకి సిద్ధమవుతున్నారు? రాజకీయ సమీకరణాలు ఎలా మారనున్నాయి?

ఆశావహుల వివరాలతో పాటు పూర్తిస్థాయి రాజకీయ విశ్లేషణ త్వరలోనే... సికె న్యూస్ మధిర

## అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన రేగొండ రంజిత్ రెడ్డి

- జన్మదిన వేడుకలను ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంతో నిర్వహణ
- హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి



**షాద్ నగర్ నియోజకవర్గ నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28:**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ గ్రామంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గ్రామానికి చెందిన రేగొండ రంజిత్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారణలో ఉన్న స్వాముల కోసం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి--మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత ఆలయంలో అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అయ్యప్ప స్వాములకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.

ఈ సందర్భంగా నాయకులు రేగొండ రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జన్మదినాన్ని అయ్యప్ప స్వాముల సేవకు అంకితం చేయడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచనపల్లి శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నర్సింలు, ఆలయ కమిటీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, హరిజివన్ స్వామి, సుధాకర్ గౌడ్, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కృష్ణ, చించోటి కృష్ణ గౌడ్, నర్సింలు, విష్ణేష్ రెడ్డి, రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

- రంగాపూర్‌లో వీరనాగమ్మ, మైసమ్మ విగ్రహాల నిర్మాణానికి రూ.45 వేల ఆర్థిక సాయం
- అమ్మవారి చల్లని దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని
- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఆకాంక్షించారు



**షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 28 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరనాగమ్మ, మైసమ్మ విగ్రహాల నిర్మాణానికి ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి శనివారం రూ.45 వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో అమ్మవార్ల విగ్రహాల నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అవినాష్, రాఘవేందర్, రామచంద్రి, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, గణేష్, జింకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ దంపతులను ఆశీర్వదించిన కర్నాటి రామారావు

తునికిపాడు గ్రామంలో ఘనంగా నూతన గృహప్రవేశ వేడుక



**మధిర నవంబర్ 28(సికె న్యూస్)**ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, తునికిపాడు గ్రామానికి చెందిన రామిశెట్టి సదాశివరావు–వెంకటరామమ్మ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం శుభప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తునికిపాడు గ్రామ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు హాజరై నూతన గృహంలోకి అడుగుపెట్టిన సదాశివరావు, వెంకటరామమ్మ దంపతులను ఆత్మీయంగా ఆశీర్వదించారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు.

సొంతింటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందదాయకమైన సందర్భమని, నూతన గృహంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా కర్నాటి రామారావు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొని నూతన గృహప్రవేశ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే,



ఎంపీ రఘునందన్ రావు



**సీ కే న్యూస్ చేగుంట** :చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాల బాలికల ఫెన్సింగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా వచ్చిన మెదక్ ఎం. పి రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని అన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు ఉపాధి, ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు 2% కోటా కింద ఎంతో ఉపయోగపడుతుందని, కావున ప్రతి ఒక్కరూ వారికి నచ్చిన క్రీడలలో పాల్గొంటూ ఉన్న ఊరుకు, చదువుతున్న పాఠశాలకు, కళాశాలలకు, జిల్లాకు,రాష్ట్రానికి, దేశానికి తల్లి తండ్రులకి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని మోడీ క్రీడలకు ప్రాధాన్యమిస్తూ ఖేలో ఇండియా పోటీలు ప్రవేశపెట్టారని ఖేలో ఇండియా పోటీల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని రాష్ట్రానికి దేశానికి ప్రాతినిధ్యం వహించి ఎన్నో పథకాలు సాధించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నారని ఆయన అన్నారు జరిగిన పోటీలలో విజేతలు వీరే అండర్ 14 బాలికల ఫాయిల్ విభాగంలో అస్మిత, ఆధ్యా శశి,శాలిని, విగ్నేశ్వరి సాబేర్ విభాగంలో జ్యోతి, శరణ్య, హాసిని,స్వాతి ఈపీ భాగంలో మహిమ, జయలక్ష్మి, సారిక, సాన్విక, అండర్ 14 బాలురవిభాగంలో ఫాయిల్ విభాగంలో లక్కీ, అజయ్,నవతేజ్,నవదీప్ సాబేర్ విభాగంలో భరత్, మనోజ్, హర్షవర్ధన్,ప్రణీత్ ఈపీ విభాగంలో మహేందర్,భరత్ రాజ్, హరికృష్ణ,సాత్విక్, అండర్ 17 బాలికల ఫాయిల్ విభాగంలో కీర్తన,భవాని,ఎస్తేర్ రాణి,ఐశ్వర్య,సాబేర్ విభాగంలో జెస్సికా, అనురాధ, వర్ష, అలేఖ్య ఈపీ విభాగంలో సహస్ర,దీప్తి,ఐశ్వర్య, కనకలక్ష్మి అండర్ 17 బాలుర ఫాయిల్ విభాగంలోభానుచరణ,రంజిత్ కుమార్,రాహుల్,పండు,సాబేర్ రాకేష్,చరణ్,అరవింద్, ఆంజనేయులు ఈపీ విభాగంలో రిత్విక్,రాఘవేందర్, వినయ్ కుమార్, రంజిత్ కుమార్ అండర్ 19 బాలికల ఫాయిల్ విభాగంలో

భార్గవి, యం. శ్రీజ,అశ్విత, ఎల్ శ్రీజ,సాబేర్ విభాగంలో నిఖిత,హరిప్రియ,గీతిక, అర్చన ఈపీ విభాగం లోనందిని, ఎస్తేర్ రాణి, ధన లక్ష్మీ,ఉషశ్రీ అండర్ 19 బాలుర ఫాయిల్ విభాగంలోరాజేందర్,ప్రభాస్,స్టార్విన్ సాబేర్ విభాగంలో విత్తు, నరేష్, వరుణ్ సందేశ్,చైతన్య,ఈపీ విభాగంలోచందు,అజయ్, ఫైజాన్,జగదీష్ గెలుపొందారనీ కోచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.గెలిచిన వీరందరూ వచ్చే నెల మొదటి వారంలో కరీంనగర్ జిల్లా రేకుర్తిలో జరిగే రాస్తాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు వీరి గెలుపు పట్ల ఉమ్మడి మెదక్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శులు నాగరాజు శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి గణపతి సమ్మయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ స్పోర్ట్స్ ఇన్చార్జి ప్రమోద్ సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ కళాశాల సిబ్బంది చేగుంట మండల బిజెపి అధ్యక్షులు ఎల్లారెడ్డి భూపాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుజాత మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య స్వాతి సంతోష్ రెడ్డి భూపాల్ రెడ్డి రతన్ తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులతో కలిసి టిఫిన్ చేసిన పెద్దతండ గ్రామ సర్పంచ్ ఎం. నార్యా నాయక్



ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకం అమలును పరిశీలన.. విద్యార్థులతో మమేకమై అల్పాహారం స్వీకరణ

**మల్దకల్, నవంబర్ 28:**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దతండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉదయం అల్పాహార పథకాన్ని గ్రామ సర్పంచ్ ఎం. నార్యా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని స్వయంగా పరిశీలించి, పంపిణీ విధానం, ఆహార నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి కూర్చొని అల్పాహారం స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా విద్యార్థులు పోషకాహారంపై శ్రద్ధ చూపాలని, ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సర్పంచ్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించిన సర్పంచ్ ఎం. నార్యా నాయక్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు.

## తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ -2026 అరౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు




**మధిర నవంబర్ 28(సికె న్యూస్)**మధిర రాత్రి హైదరాబాద్ ఐటీసీ కాకతీయ హోటల్లో ఎల్ నినో ప్రభావంతో రాబోయే కరువును ఏ విధంగా ఎదుర్కోవాలి తాగునీరు, సాగునీరు, వ్యవసాయం పంటలు, పట్టణాలలో నీటి మరియు కాలుష్య సమస్యపై, అడవులు, పర్యావరణ పరిరక్షణ పై తగు సూచనలు సలహాలు వివిధ ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల తో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ బట్ట. అంజన్ బాబు.

## ఘనంగా ముగిసిన మాదిగ మహారాజుల వనసమారాధన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న 1వ వార్డు కౌన్సిలర్ దోర్నాల శిరీష



**మధిర నవంబర్ 28(సికె న్యూస్)**మధిర మున్సిపాలిటీ 1వ వార్డు జిలుగుమాడు సాయినగర్, మాదిగ పెద్దల ఆధ్వర్యంలో ఆత్మూరులోని అబ్బూరి మామిడి తోటలో మాదిగ మహారాజుల వనసమారాధన – వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిలుగుమాడు, సాయినగర్ కు చెందిన మాదిగ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. మాదిగ కుల పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు అందరూ కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కుల ఐక్యత, పెద్దలను గౌరవించడం, సంప్రదాయాలను కాపాడుకోవడం యొక్క ఆవశ్యకతను పెద్దలు గుర్తు చేశారు.మామిడి తోటలో సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు కార్యక్రమానికి ప్రత్యేక శోభ తెచ్చారు. అందరూ కలిసి ఒకే చోట వనభోజనాలు చేసి, ఆనందంగా గడిపారు.

నిర్వాహకులు దోర్నాల వెంకటరవి, దోర్నాల మణి బాబు, దోర్నాల జానుబాబు, సాయి నగర్ పెద్దలు ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు ,విజయ రావు , కనకపుడి వెంకటేశ్వర్లు , దోర్నా కృష్ణకి, మరియు జిలుగుమాడు గ్రామ పెద్దలు దోర్నాల కోటేశ్వరరావు, వేల్పుల కొండ, దోర్నాల పెద్ద కొండ, పాప కంటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు దోర్నాల సైదులు, దోర్నాల రామకృష్ణ , మరియు పెద్దలకు, గ్రామ యువతకు, మహిళలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగ సోదరుల ఐక్యత ఇలాగే కొనసాగాలని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ఇల్లందు సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్జి స్వరూప కాటం

**ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్న న్యాయమూర్తి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధి, ఇల్లందు, నవంబర్ 28 : -**





శనివారం ఇల్లందు పట్టణంలోని సబ్ జైలును జడ్జి స్వరూప కాటం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులోని పలు రికార్డులను పరిశీలించి, ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జైలు పరిసరాలు, వంటగది, శౌచాలయాలను పరిశీలించిన న్యాయమూర్తి, ఖైదీలకు అందిస్తున్న ఆహార మెనూను తనిఖీ చేశారు. ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవడానికి జైలు లైబ్రరీలోని పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్జి స్వరూప కాటంతో పాటు సబ్ జైలు అధికారులు, సిబ్బంది ఉదయ్ కుమార్, భుజరంగరాజు, సాంబ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీకే న్యూస్ పత్రికలో ప్రచురించడానికి సిద్ధంగా ఉన్న వార్త. కావాలంటే దీనికి మరింత ఆకర్షణీయమైన ప్రధాన శీర్షిక కూడా రూపొందించవచ్చు.

## ఇల్లూరు గ్రామంలో ధాన్యం ట్రాక్టర్ బోల్తా.. లబోదిబోమంటున్న రైతు



**మధిర నవంబర్ 28(సికె న్యూస్)**మధిర ఇల్లూరు గ్రామంలో శనివారం ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వాగులో బోల్తా పడింది. ట్రాక్టర్‌కు ఉన్న ట్రాలీ పక్కకు ఒరిగిపోవడంతో అందులోని ధాన్యం మొత్తం నీటిలో కొట్టుకుపోయింది.

కష్టపడి పండించిన పంట కళ్ల ముందే నీటిలో కలిసిపోవడంతో రైతు లబోదిబోమంటూ రోదించాడు. ప్రభుత్వం డబ్బులు వెచ్చించి బ్రిడ్జి కట్టించినా.. ఎన్నాళ్లీ కష్టాలు మాకంటూ గ్రామ ప్రజలు, కూలీలు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులు వెంటనే స్పందించి మిగిలిన బ్రిడ్జి నిర్మించాలని, నష్టపోయిన రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కునూరు గోపాల్ గౌడ్ చిత్రపటానికి డాక్టర్ ఎన్. అశోక్ నివాళులు

- **హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కునూరు లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 28.**యాదాద్రి భువనగిరి జిల్లా:హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కునూరు లక్ష్మణ్ గౌడ్ తండ్రి కునూరు గోపాల్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. అశోక్ పరామర్శించారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జస్టిస్ కునూరు లక్ష్మణ్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భోగారం గ్రామాన్ని ఎంపీటీసీ, సర్పంచ్‌గా అభివృద్ధి పథంలో నడిపిస్తూ, పేద ప్రజలకు అండగా నిలిచి, ప్రతి పేద కుటుంబం సంతోషం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి కునూరు గోపాల్ గౌడ్ అని డాక్టర్ ఎన్. అశోక్ పేర్కొన్నారు.ప్రజాసేవకు అంకితమైన ఆయన మృతి సమాజానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.గోపాల్ గౌడ్ లేని లోటు కుటుంబానికే కాకుండా, ఆయన సేవలు పొందిన గ్రామ ప్రజలకు, సమాజానికి తీవ్ర విషాదాన్ని కలిగించిందని డాక్టర్ ఎన్. అశోక్ విచారం వ్యక్తం చేశారు.

# నకిలీ రెవెన్యూ రికార్డులు సృష్టించి వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు కుట్ర.

- **ఫోర్జరీ, చీటింగ్, బెదిరింపులకు పాల్పడిన నలుగురిపై కేసు నమోదు.**
- **ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో.. మరో ఇద్దరు పరారీలో.**
- **ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా**

**సికె.న్యూస్.ఆదిలాబాద్:**ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ శివారులో వ్యవసాయ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు నకిలీ రెవెన్యూ రికార్డులు సృష్టించి, ఫోర్జరీ, మోసం, బెదిరింపులకు పాల్పడిన నలుగురు వ్యక్తులపై ఆదిలాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఫిర్యాదుదారుడు మంతెన సుదర్శన్ (61),తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపూర్ శివారులోని అంకోలి--తాంతోలి రహదారి సమీపంలో సర్వే నంబర్లు 68/44/2, 68/44/3లో తనకు, తన అన్నకు కలిపి మొత్తం 3 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు నిందితులు కుట్రపూరితంగా వ్యవహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2004--2005 సంవత్సరాల్లో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి, తప్పుడు పహాణీలు సృష్టించి సుమారు ఎకరం 24 గుంటల భూమిని అక్రమంగా తమ పేరుపై పొందేందుకు ప్రయత్నించినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంపై బాధితులు రెవెన్యూ అధికారులు, న్యాయస్థానాలను ఆశ్రయించగా వారికి అనుకూలంగా ఉత్తర్వులు వచ్చినప్పటికీ, నిందితులు నకిలీ పత్రాలను ఆధారంగా చేసుకుని భూమిలోకి వెళ్లకుండా అడ్డుకోవడం, గొడవలకు దిగడం, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో తెలిపారు.

ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 461/2026 కింద భూ సెక్షన్లు 447, 420, 467, 468, 471, 386, 120(బీ) తీ/ఎ 34 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో ఉండగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. వారి ఆచూకీ కోసం పోలీసులు చర్యలు చేపడుతున్నారు.

**నిందితుల వివరాలు:**

1: నల్లగంటి నవీన్ కుమార్ (41), ం/శీ నల్లగంటి ప్రసాద్, వృత్తి అడ్వకేట్, ఖానాపూర్, ఆదిలాబాద్. (పోలీసుల అదుపులో)

-2: నల్లగంటి రాజమ్మ (58), ఎ/శీ నల్లగంటి ప్రసాద్, ఖానాపూర్, ఆదిలాబాద్. (పోలీసుల అదుపులో)

-3: నల్లగంటి ప్రసాద్ (పరారీలో).

-4: నల్లగంటి సాగర్, తండ్రి ప్రసాద్ (పరారీలో).

ప్రభుత్వ రికార్డులను తారుమారు చేయడం, నకిలీ పత్రాలు సృష్టించడం, ఇతరుల ఆస్తులను అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా తెలిపారు.

ఈ కేసులో ఎస్సై వి. విష్ణువర్ధన్ తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మృతిరాలు కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన మక్తగూడ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు

**నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న ప్రజాప్రతినిధులు**

**షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి నవంబర్ 28**



రంగారెడ్డి జిల్లాషాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు మండలం మక్తగూడ పంచాయతీ గ్రామ పరిధిలోని పెద్దగుట్ట తండా నిరుపేద కుటుంబానికి చెందిన కేతావత్ పద్మ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఈరోజు మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగింది. ఈ విషయం తెలుసుకున్న మక్తగూడ గ్రామ సర్పంచ్ శ్రీరాములు, వార్డు సభ్యులు దయ్యాల శ్రీను చందర్ నాయక్ గూడురూ మాజీ సర్పంచ్ రాందాస్ నాయకు జరుకుల పాండు శంకర్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ గోపాల్ నాయ క్ బిటెక్ రాందాస్ నాయక్ తదితరులు. స్పందించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు తమ వంతుగా ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తోడుగా నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్ల పరిశీలన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**సికె.న్యూస్.బోథ్:** జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారి పర్యటన సందర్భంగా డిసెంబర్ 1వ తేదీన బోథ్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించనున్న నేపథ్యంలో, ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పరిశీలించారు ఈ సందర్భంగా ణవీ&ఌూ,అడిషనల్ ణవీ&ఌూ, ఆసుపత్రి సూపరింటెండెంట్ గార్లతో కలిసి ఆసుపత్రి భవనాన్ని సందర్శించి, ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఇతర అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో బోథ్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవల పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మిథిలేష్ గారికి ఌ+ రేడియాలజీ విభాగంలో సిట్ వచ్చినందున వారిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న,గడ్డం సురేందర్, చందు, యండి సద్దాం,మురళి గౌడ్,మౌలానా తదితరులు ఉన్నారు

# ఆదిలాబాద్‌లో వైభవంగా మహాకోటి దీపోత్సవం

**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్**




**సికె.న్యూస్..ఆదిలాబాదు:**ఆడపిల్లలకు చిన్న వయసులో వివాహాలు చేయకుండా వారి చదువు, ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలోని మార్వాడి ధర్మశాల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాకోటి దీపోత్సవానికి ఆయన ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు.

దేశంలోనూ, ప్రపంచంలోనూ సగం జనాభా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆడపిల్లలకు విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో తల్లిదండ్రులు పూర్తి సహకారం అందిస్తేనే ఆశించిన లక్ష్యాలను సాధించగలమని స్పష్టం చేశారు. ఆలయ వేదికగా గణేశ్ ఉత్సవాలు, కార్తీక దీపోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్తీక మాసంలో జిల్లాలోని జైనథ్ స్వామినారాయణ ఆలయంలో జరిగే జాతరతో పాటు పలు దేవాలయాల్లో ఆధ్యాత్మిక వేడుకలు వైభవంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ పవిత్ర మాసంలో జిల్లా ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో ఉండాలని, వారి కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షిస్తూ కార్తీక దీపోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వారికి కలెక్టర్, ఎస్పీ మెమంటోలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డీఎస్పీ, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, సభ్యులు కందుల రవిందర్, రవిందర్ రేణికుంట, సంతోష్ అగ్రవాల్, పిల్లి మహిపాల్, మీడియా ప్రతినిధులు, మహిళలు, భక్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం పరిధిలోని నందిన్నె గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ...

బహుజనుల అభివృద్ధి కోసం, స్త్రీ విద్య కోసం జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఆ రోజుల్లోనే త్యాగం, అంకితభావం, కృషి పట్టుదల, ఆదర్శం, అభ్యుదయం ఆచరణలకు దిక్సూచిగా మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలే కృషిచేశారు, భారతదేశంలో మహిళా అభ్యుదయం, వెనుకబడిన ప్రజల కోసం పని చేశారని అవిద్య, అసమానతలకు రూపుమపడం కోసం ఏంతో కృషి చేసారని వారి ఆశయ సాధనకై యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, నందిన్నె ప్రకాష్ రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, సర్పంచ్ నాగమ్మ వెంకటేష్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్, యుగంధర్ గౌడ్, రంగారెడ్డి, తాయిరెడ్డి , నారాయణ రెడ్డి, నాగేష్, మహాదేవుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.